వివాహ వేడుకలో మాజీ మంత్రి హరీశ్‌రావు

వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చిలిపిచెడ్, మార్చి 7: మండలంలోని శీలాంపల్లి మాజీ సర్పంచ్ కవితా ముకుందరెడ్డి కూతురు వివాహం హైదరాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ సర్పంచులు, నాయకులున్నారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు రాంపూర్ విద్యార్థి ఎంపిక

నిజాంపేట, మార్చి 7: మండలంలోని రాంపూర్ జడ్పీహెచ్ఎస్‌లో 8వ తరగతి చదువుతున్న ధనేశ్ ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు హెచ్ఎం పద్మారెడ్డి శుక్రవారం తెలిపారు. విద్యార్థితో పాటు ఉపాధ్యాయుడు అర్జున్‌ను తోటి ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, సుకన్య, నరేశ్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్ అభినందించారు.

వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

ట్రాన్స్‌కో రూరల్ చీఫ్ ఇంజినీర్ బాలస్వామి



కుచన్‌పల్లిలో కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ట్రాన్స్‌కో రూరల్ చీఫ్ ఇంజినీర్ బాలస్వామి

మెదక్, మార్చి 7 (నమస్తే తెలంగాణ): హవేళీఘనపూర్ మండలంలోని కూచన్‌పల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో రూ.కోటితో కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు చార్జింగ్ చేసి ట్రాన్స్‌కో రూరల్ చీఫ్ ఇంజినీర్ బాలస్వామి ప్రారంభిచారు. జిల్లా వ్యాప్తంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వేసవిలో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. 5 ఎంవీఏ విద్యుత్తు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (పీటీఆర్)ను చీఫ్ ఇంజినీర్ బాలస్వామి, ట్రాన్స్‌కో ఎస్ఈ శంకర్, డీఈ చాంద్‌పాషా, ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ వినోద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఛార్జి చేసి ప్రారంభించారు. నాగాపూర్ సబ్‌స్టేషన్‌లో కొత్త 11 కేవీ సుల్తాన్‌పూర్ ఫీడర్ రూ.20 లక్షలతో ప్రారంభించారు. వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

మెదక్‌రూరల్, మార్చి 7: అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీడబ్ల్యూవో హైమవతి అన్నారు. శుక్రవారం మండలంలోని పాతూరు అంగన్‌వాడీ కేంద్రం-1, చీపురుదుబ్బా తండా అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లో బియ్యం, పప్పు, పాలు, గుడ్ల నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ రికార్డ్‌లు, చిన్నారుల హాజరు తనిఖీ చేశారు.టీచర్లు, ఆయా సమయ పాలన పాటించాలని, విధుల పట్ల బాధ్యతగా ఉండాలని సూచించారు. ఆమె వెంట సీడీపీవో వెంకటరమణమ్మ ఉన్నారు.

శ్రీగురుపీఠంలో పూర్ణాహుతి

శివ్వంపేట, మార్చి 7: గూడురులో నిర్మిస్తున్న శ్రీగురుపీఠంలో చైర్మన్, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో పండితుడు వామనశర్మ పూర్ణాహుతిని శుక్రవారం జరిపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పబ్బరమేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్, పత్రాల శ్రీనివాస్‌గౌడ్, యాదాగౌడ్, లక్ష్మీకాంతారావు, బండారి గంగాధర్, అశోక్ సాదుల ఉన్నారు.

హన్‌మాన్ ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ

మెదక్‌రూరల్, మార్చి 7: మండలంలోని పేరురూలో పబ్బతి హనుమాన్ ఆలయంలో భక్తిశ్రద్ధలతో మాధవానందస్వామి శుక్రవారం పూజలు చేసి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ఆలయంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. శివ పంచాక్షరి, నల్లపోచమ్మ విగ్రహ ఊరేగింపును వైభవంగా నిర్వహించారు.

11న జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన: డీఈవో

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 7: ఈనెల 11న పాఠశాల స్థాయి విద్యార్థులకు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు డీఈవో రాధాకిషన్, డీఎస్‌వో రాజిరెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ ఉత్సవ్‌లో భాగంగా వ్యక్తిగత, గ్రూప్ విభాగాల్లో వారి ఎగ్జిబిట్లను ప్రదర్శించవచ్చన్నారు.

నిరుపేదలకు మాజీ జడ్పీటీసీ ఆర్థిక సాయం

శివ్వంపేట, మార్చి 7: పలువురు బాధిత కుటుంబాలకు మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. అల్లీపూర్‌కు చెందిన సాయిలు కూతురు వివాహానికి పుస్తెమెట్టెలు, బొజ్జతండాలో మాలోత్ రాంసింగ్ కూతురు వివాహానికి రూ.5 వేలు అందజేశారు. అల్లీపూర్‌లో డాకూరి రాములు మృతి చెందాడు. ఆ కుటుంబానికి రూ.5 వేల నగదును అందజేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

చిలిపిచెడ్: కేజీబీవీలో కూరగాయలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి సురేశ్‌రెడ్డి, ఎంపీడీవో ఆనంద్

వెల్దుర్తి కేజీబీవీలో కూరగాయలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారిణి నీలిమ.

రామాయంపేట: డి.ధర్మారం గ్రామంలో పాఠశాలలో వంటకాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో షాజులుద్దీన్

- మెనూ ప్రకారం భోజనం పెట్టాలి
- చిలిపిచెడ్, వెల్దుర్తి కేజీబీవీల్లో ప్రత్యేక అధికారుల సందర్శన

చిలిపిచెడ్, మార్చి 7: మండలంలో అన్ని పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి సురేశ్‌రెడ్డి తెలిపారు. చిట్కుల్ శివారులోని కేజీబీవీని ఆయన పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల ప్రత్యేక అధికారి అంజలి, ఎంపీడీవో ఆనంద్, ఏపీవో శ్యామ్‌కుమార్, గ్రామ కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

వెల్దుర్తి కేజీబీవీలో సందర్శన

వెల్దుర్తి, మార్చి 7: బాలికలకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందిచాలని మండల ప్రత్యేక అధికారిణి నీలిమ సూచించారు. శుక్రవారం వెల్దుర్తిలోని ప్రభుత్వ బాలుర హాస్టల్, కేజీబీవీని తహసీల్దార్ కృష్ణతో కలిసి తనిఖీ చేశారు. హాస్టల్, పాఠశాలలో రికార్డులు, రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. తరగతి గదులు, మూత్రశాలలు, స్నానపు గదులు, వంటగది, వంట సామగ్రి, కూరగాయలను పరిశీలించారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరీ, పంచాయతీ ఈవో బలరాం రెడ్డి, వార్డెన్ నవీన్, ఎస్‌వో ఫాతిమా తదితరులు ఉన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట, మార్చి 7: విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, లేకుంటే చర్యలు తప్పవని ఎంపీడీవో షాజులుద్దీన్ హెచ్చరించారు. శుక్రవారం డీ.ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో సందర్శించారు. పాఠశాలలో పరిసరాలతో పాటు వంట గదికి వెళ్లి ఆరా తీశారు. అక్కడే ఉన్న కూరగాయలు, బియ్యాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. శ్రద్ధ పెట్టి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. అనంతరం ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించారు.

వేతనాలు అందక పంచాయతీ కార్మికుల భిక్షాటన

వెల్దుర్తి: మాసాయిపేటలో భిక్షాటన చేస్తున్న పంచాయతీ కార్మికులు

మనోహరాబాద్: ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

శివ్వంపేట: ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

వెల్దుర్తి, మార్చి 7: మూడు నెలల నుంచి జీతాలు రాలేవని, కుటుంబ పోషణ భారం కావడంతో భిక్షాటన చేస్తున్నామని మాసాయిపేట పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని నిరసిస్తూ శుక్రవారం పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో దుకాణాల వద్దకు వెళ్లి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరికీ జీతాలు ఇస్తున్న ప్రభుత్వం వద్ద తమకు ఇవ్వడానికి పైసలు లేవా అని మండిపడ్డారు. తాము చెత్తా చెదారాన్ని తొలిగిస్తూ, మురికిలో పని చేసి గ్రామాలను శుభ్రంగా చేస్తామన్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు గ్రామంలో ఎలాంటి పనులు చేయబోమని, ప్రభుత్వం స్పందించి వెంటనే తమకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని ధర్నా

శివ్వంపేట, మార్చి 7: గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని శివ్వంపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహా ప్రతి నెలా గ్రీన్ చానల్ ద్వారా ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీని అమలుచేయాలన్నారు. ప్రమాదబీమా సౌకర్యం కల్పించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్వామి, వసంత, బాలకృష్ణ, భిక్షపతి తదితరులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

మనోహరాబాద్, మార్చి 7: మూడు నెలలుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడంతో అప్పులు తెచ్చుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆసీఫ్ తెలిపారు. శుక్రవారం మనోహరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్మికులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా పంచాయతీ కార్మికుల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఎస్‌టీవోలో వేసిన చెక్కులు వెంటనే విడుదలయ్యేలా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నేరుగా వేతనాలను వారి అకౌంట్లలో జమ చేస్తామని మంత్రి సీతక్క ఇచ్చిన హామీ మూడు నెలలు గడుస్తున్నా ఆచరణలో అమలుకావడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు స్వామి, వీరేశ్, కార్మికులు పుష్ప, ఇందిర, బాలమణి, అంజయ్య, అర్జున్, రాములు, ముత్యాలమ్మ, శోభ, లక్ష్మి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి

మెదక్ మున్సిపాలిటీ: జడ్పీ కార్యాలయ మహిళా ఉద్యోగులను సన్మానించిని జడ్పీ సీఈవో ఎల్లయ్య

మెదక్ మున్సిపాలిటీ: సంధ్యారాణిని సన్మానిస్తున్న సిద్దార్థ విద్యాసంస్థల మహిళా ఉపాధ్యాయులు

చేగుంటలో మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగులను సన్మానించిన అయిత పరంజ్యోతి

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 7: మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నారన్నారని సఖీ సెంటర్ సెంట్రల్ అడ్మిని స్ట్రేటర్ రేణుక అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత సభ్యులు హరిత, అరుంధతి, నిదర్శిని, దీప్తి, సంధ్యశ్రీ, నాగరాణి పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులను సన్మానించి జడ్పీ సీఈవో

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పీ కార్యాలయంలోని మహిళా ఉద్యోగులు జడ్పీ సీఈవో ఎల్లయ్య ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మహిళా శక్తిని, యుక్తిని చాటిచెప్పేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకోవాలన్నారు. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సహా వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి, గౌరవించి ప్రోత్సహించేందుకు మహిళా దినోత్సవాన్ని జరుపుకొంటున్నామన్నారు.

సమాజంలో మహిళల పాత్ర గొప్పది

రామాయంపేట, మార్చి 7: సమాజంలో మహిళల పాత్ర గొప్పదని రామాయంపేట తహసీల్దార్ రజినీకుమారి అన్నారు. తహసీల్ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకొన్నారు.



రామాయంపేట తహసీల్దార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

శివ్వంపేట మండలం దొంతిలో..

శివ్వంపేట, మార్చి 7: మండలంలోని దొంతి గ్రామంలో లయన్ డాక్టర్ వి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన మహిళా మణులకు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిని సాయి సౌమ్య, లయన్ మహేందర్‌రెడ్డి, సుష్మ, లక్ష్మి, కృషి విజ్ఞాన సంస్థ లక్ష్మీకాంతారావు, ఉన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 7: ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురిని ఘనంగా సన్మానించారు.

శివ్వంపేటలో

ఉత్తమ మహిళా విద్యావేత్తగా సంధ్యారాణి

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 7: సిద్దార్థ విద్యాసంస్థల అధినేత సంధ్యారాణికి ఉత్తమ మహిళా విద్యావేత్త అవార్డు వరించింది. తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల (ట్రెస్మా) ఆధ్వర్యంలో ఈనెల 6న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సంధ్యారాణి ఈ అవార్డు అందుకున్నారు.

సమాజంలో ప్రతి మహిళను గౌరవించాలి

చేగుంట, మార్చి 7: సమాజంలో ప్రతి మహిళను గౌరవించాలని, అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పరంజ్యోతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేగుంటలోని మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగులను పలువురు ఘనంగా సన్మానించి, అభినందించారు.

బీవీఆర్ఐటీలో డాక్టర్ రెడ్డీస్ వెలడిక్టరీ ప్రోగ్రాం

ట్రైనీలకు సర్టిఫికెట్లను ప్రధానం చేస్తున్న కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ భాను రాధిక

నర్సాపూర్, మార్చి 7: నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ ఎస్ఎమ్‌టీ (సెల్ఫ్ మేనేజ్‌మెంట్ ట్రైనీస్) 36వ బ్యాచ్ వెలడిక్టరీ ప్రోగ్రామ్‌ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కెమికల్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు 45 రోజులు శిక్షణను అందించారు. ట్రైనీలు పరిశ్రమలో పనిచేయడానికి అవసరమైన ప్రాథమిక అంశాలను బోధించారు. ఈ సందర్భంగా సీఎస్ఈ హెచ్‌వోడీ డాక్టర్ మధుబాబు మాట్లాడుతూ వృత్తిపరమైన జీవితంలోని తొలి ఐదేండ్లు కష్టపడి పనిచేస్తే భవిష్యత్తులో విజయవంతం అవుతారన్నారు. కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ భాను రాధిక విద్యార్థులకు మనస్సును, భావోద్వేగాలను నియంత్రించుకోవడం ముఖ్యమన్నారు. అనంతరం ట్రైనీలు డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ ఉద్యోగులు, అధ్యాపకులను సత్కరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ అతిథులు హిమాంఘ, సతీశ్‌కుమార్, నీలిమా కులకర్ణి, కేవీ మోహన్‌రావు, షాలిని మన్‌హాస్, అచ్యుత రామరాజు, బీవీఆర్ఐటీ నుంచి డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్‌దూబే, పీహెచ్ఈ హెచ్‌వోడీ డా.పి.విష్ణు, సత్యనారాయణరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య

గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య

చేగుంట, మార్చి 7: గ్రామాల్లో తాగు నీటి సమస్య రాకుండా, పచ్చదనం పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పేర్కొన్నారు. చేగుంటలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, అనంతసాగర్ గ్రామాలను శుక్రవారం సదర్శించారు. గ్రామాల్లో తాగు నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పచ్చదనం పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ 2020 పథకంలో భాగంగా ఈనెల మార్చి 31 వరకు 25 శాతం తగ్గింపుతో చెల్లించుకోవాలని యాదయ్య సూచించారు. ఆయన వెంట ఎంపీవో ప్రశాంత్, ఈవో నరేశ్ తదితరలున్నారు.

సాగునీటి సరఫరాను పర్యవేక్షించాలి

- కలెక్టర్ రాహుల్‌రాజ్

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, మార్చి 7 (నమస్తే తెలంగాణ): సాగు నీటి సరఫరాను వ్యవసాయ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్‌తో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేతలతో సాగునీటి వినియోగంపై సమీక్షించారు. వరికి సాగు నీటి వినియోగ పరిస్థితి, రిజర్వాయర్లలోని నీటి మట్టాన్ని అడిగి తెలుసుకున్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని నీరు వృథా కాకుండా పర్యవేక్షించాలన్నారు. కాల్వలను సందర్శించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

6,516 మందికి 6,282 మంది విద్యార్థులు హాజరు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 7: ఇంటర్ పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 30 పరీక్షా కేంద్రాల్లో 6,516 మందికి 6,282 మంది విద్యార్థులు హాజరయ్యారు. జనరల్‌లో 5,656 మంది, ఒకేషనల్‌లో 626 మంది 94.40 శాతం విద్యార్థులు హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి మాధవి తెలిపారు. విద్యార్థులు పరీక్షా సమయానికి ముందే ఆయా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

ఎస్సీ వర్గీకరణను నాలుగు గ్రూపులుగా చేయాలి

మెదక్‌లో డప్పుల ప్రదర్శన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మెదక్, మార్చి 7 (నమస్తే తెలంగాణ): ఎస్సీ వర్గీకరణను 3గా కాకుండా ఏబీసీడీ 4 గ్రూపులుగా చేయాలని, రిజర్వేషన్లలో సామాజిక న్యాయం జరగాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, కార్యనిర్వాహక అధ్యక్షుడు బాల్‌రాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు పరశురాములు, శ్రీనివాస్, దండోళ్ల సామెల్, రామస్వామి తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో మాదిగల డప్పుల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవిటి గట్టయ్య, జిల్లా, మండల నాయకులు పోచయ్య, దుర్గయ్య, ప్రవీణ్, నర్సింలు, చంద్రయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని పాదచారి మృతి

రవుజా(ఫైల్)

నర్సాపూర్, మార్చి 7: గుర్తుతెలియని వాహనం ఢీకొని పాదచారి మృతి చెందిన ఘటన మండలంలోని నారాయణపూర్ సమీపంలోని రహదారిపై శుక్రవారం జరిగింది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నారాయణపూర్ పంచాయతీ గంగారాం తండాకు చెందిన జర్పుల రవుజా (50) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం తన పొలం వద్దకు వెళ్లి పనులు ముగించుకుని ఇంటికి బయలుదేరాడు. నారాయణపూర్ శివారులోని ఓ పౌల్ట్రీఫామ్ దాటి కొద్ది దూరం నడుచుకుంటూ వస్తున్నాడు. ఆ సమయంలో గుర్తుతెలియని వాహనం రవుజాను ఢీకొట్టింది. దీంతో రవుజా తలకు తీవ్ర గాయమైంది. ఇది గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రవుజాను నర్సాపూర్ ఏరియా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. డాక్టర్ పరిశీలించి అప్పటికే మృతిచెందాడని తెలిపారు. మృతుడి కుమారుడు జర్పుల సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

మనస్తాపంతో ఉరేసుకుని వ్యక్తి మృతి

శివ్వంపేట, మార్చి 7: మనస్తాపంతో వ్యక్తి ఉరేసుకుని మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన గుమ్ముల శేఖర్ (35) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. గుమ్ముల శేఖర్ భార్య పదేండ్ల కిందటే మృతిచెందింది. ఒంటరిగా ఉంటూ చాలా రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. తన భార్య చనిపోయిందని బాధపడేవాడు. ఈ నెల 6న మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకుని మృతిచెందాడు. ఈ విషయమై మృతుడి తండ్రి శివయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కనీస వేతనాల జీవోను సవరించాలి



వినతి పత్రం ఇస్తున్న నాయకులు

మెదక్, మార్చి 7 (నమస్తే తెలంగాణ): 73 వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం మెదక్ అసిస్టెంట్ లేబర్ అధికారి లక్ష్మీరెడ్డికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో పనిచేస్తున్న కార్మికులు సుమారు కోటి 20 లక్షల మంది ఉన్నారని, వారి వేతనాలు ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుంచి 2012 మధ్య సవరణలు చేశారే తప్ప, ఐదేండ్లకోసారి సవరించాల్సిన ఈ జీవోలను 18 ఏండ్లు గడిచినా, ఇప్పటికీ సవరించలేదని వాపోయారు.

చిన్నశివునూర్‌లో ఘనంగా స్వయం పాలన

చేగుం